# 1858 -1947 మధ్య ఇండియా

1. లార్డ్ కానింగ్ అలహాబాద్ దర్బార్‌ను ఏ రోజున నిర్వహించాడు?

– నవంబర్ 1, 1858

2. ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య ఏ సంవత్సరంలో మొదటి టెలిగ్రాఫ్ లైన్‌ను వేశారు?

– 1870

3. ఇంగ్లాండ్ – ఇండియాల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడానికి సూయాజ్ కాలువను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

– 1869

4. ఏ సంవత్సరంలో మొదటిసారిగా ఇండియాలో బడ్జెట్‌ను తయారు చేశారు?

– 1860

5. మన దేశంలో ఏ సంవత్సరం నుంచి ఆదాయ పన్నును విధిస్తున్నారు?

– 1860

6. విక్టోరియా మహారాణిని ఏ రోజు నుంచి భారతదేశ మహారాణిగా ప్రకటించారు?

– 1877 జనవరి 1

7. 1858 సంవత్సరంలో భారతదేశంలో ఎన్ని సంస్థానాలు ఉన్నాయి?

– 562

8. స్వదేశీ రాజుల విదేశీ వ్యాపారాన్ని నిషేధించిన వైస్రాయ్?

– కర్జన్

9. బ్రిటీష్ వారు 1839లో అఫ్ఘానిస్థాన్‌పై దండెత్తడానికి గల కారణం?

– రష్యా భారతదేశంపై దండెత్తి ఆక్రమించుకుంటుందన్న భయంతో

10. బ్రిటీష్ వారు అఫ్గానిస్థాన్‌పై దండెత్తినప్పుడు అఫ్ఘన్ పాలకుడు?

– దోస్త్ మహ్మద్

11. అస్సాంను ఎవరి ఆధీనం నుంచి బ్రిటీష్ వారు స్వాధీనం చేసుకున్నారు?

– బర్మారాజు

12. బర్మా ఏ సంవత్సరం నుంచి బ్రిటీష్ సామ్రాజ్యంలో భాగం అయింది?

– 1885

13. బర్మాకు ఏ సంవత్సరంలో స్వాతంత్ర్యం వచ్చింది?

– 1948

14. 1858 చట్టం ప్రకారం భారతదేశ పాలనా వ్యవహారాలు చూడ్డానికి నియమించిన బ్రిటీష్ మంత్రి మండలి సభ్యుడిని ఏమని పిలుస్తారు?

– సెక్రెటరీ ఆఫ్ స్టేట్

15. బ్రిటీష్ వారు బర్మాపై దండెత్తడానికి (1885లో) గల కారణం?

– బర్మాలో ఫ్రెంచి వారి ప్రాబల్యం పెరగడం

www.sakshieducation.com